హైకోర్టు జడ్జిలకు సన్మానం..

మాట్లాడుతున్న అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి తదితరులు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఫిబ్రవరి 25 : తెలంగాణ హైకోర్టు జడ్జీలుగా పదోన్నతి పొందిన రేణుక యారా, నర్సింగ్ రావు నందికొండ, తిరుమలాదేవి ఈదా, బి.ఆర్.మధుసూదనరావులను నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విచ్చేన అతిథులను నాంపల్లి కోర్టుల ఇన్‌చార్జి, జిల్లా జడ్జి సురేశ్, న్యాయవాదులు, సిబ్బంది స్వాగతం పలికారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శితో పాటు సభ్యులు నలుగురు జడ్జిలను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాల్ని అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజ్యవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ హైకోర్టుకు మరో నలుగురిని నియమించడం హర్షణీయమన్నారు. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా వారిని సన్మానించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనాథ్, ఉపాధ్యక్షులు గోకుల్, రామాంజనేయులు, సంయుక్త కార్యదర్శి మామిడాల రమేశ్, సభ్యులు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సర్కిల్ -14 డిప్యూటీ కమిషనర్‌గా లావణ్య

అబిడ్స్ ఫిబ్రవరి 25: జీహెచ్ఎంసీ సర్కిల్-14 నూతన డిప్యూటీ కమిషనర్‌గా దుబ్బాక లావణ్య పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన విద్యాధర్ ను బదిలీ చేసి ఆయన స్థానంలో సిరిసిల్ల కమిషనర్ గా పనిచేసిన దుబ్బాక లావణ్యను ఇక్కడికి బదిలీ చేశారు. బాధ్యతలను స్వీకరించిన లావణ్య మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో పౌర సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆస్తి పన్ను వసూలు టార్గెట్ ను పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు ఆమె చెప్పారు. సర్కిల్లో గత సంవత్సరం 90 కోట్ల రూపాయల ఆస్తి పన్ను వసూలు కాగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 50 కోట్ల రూపాయల ఆస్తి పన్ను వసూలు అయిందన్నారు. మిగిలిన 40 కోట్ల ఆస్తి పన్నును నిర్ణీత గడువు తేదీలోపు వసూలు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

దివ్యాంగుల సంక్షేమానికి నిరంతరం కృషి

దివ్యాంగులకు గుర్తింపు కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక , ఫిబ్రవరి 25 : దివ్యాంగుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తున్నట్లు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. మంగళవారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ ఇండియా అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన యూనిక్యూ దివ్యాంగుల గుర్తింపు కార్డులను ఆయన నియోజకవర్గంలోని దివ్యాంగులకు అందజేశారు.

ఎమ్మెల్యే హెచ్చరికలతోనే శివరాత్రి నుంచి వాహనాలకు అనుమతి..

అంబర్‌పేట : వారం రోజుల్లో అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను ప్రారంభించకుంటే నేనే ప్రారంభిస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హెచ్చరించడంతోనే కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మంగళవారం ఫ్లైఓవర్ సందర్శనకు వచ్చారని, శివరాత్రి నుంచి వాహనాల రాకపోకలకు అనుమతి ఇస్తున్నారని పలువురు బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గోల్నాక డివిజన్ సీనియర్ నాయకులు ఎ.సురేశ్‌గౌడ్, అనంతుల అనిల్, భాస్కర్‌గౌడ్, పాక ధర్మేందర్ తదితరులు ఎమ్మెల్యేతో కలిసి మాట్లాడారు. అంబర్‌పేట ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా సరైన స్పందన లేదన్నారు. వారం రోజులలోపు వాహనాలకు అనుమతించకపోతే ప్రారంభిస్తానని ఎమ్మెల్యే చెప్పినందుకే శివరాత్రి నుంచి వాహనాలు అనుమతించడానికి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఫ్లైఓవర్ పై వాహనాల రాక పోకలకు అనుమతిస్తున్నందుకు సంతోషమన్నారు.

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను కలిసి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సీసీ రోడ్డు పనుల పరిశీలన

అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే పనులు పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

– గోల్నాక, ఫిబ్రవరి 25

గాలయ్యకు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు

గాలయ్యను సత్కరిస్తున్న ప్రతినిధులు

కార్వాన్ ఫిబ్రవరి 25 : విద్యారంగంలో 35 సంవత్సరాల అపార సేవలు అందించిన తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆసిఫ్‌నగర్ మండలి అధ్యక్షుడు బి. గాలయ్యకు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు ప్రదానం చేశారు. జియాగూడలోని ఎస్‌బీఏ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్, ఆరాస్తు జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాలయకు అవార్డును ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో రవికుమార్, టీ జితేందర్ సింగ్, శైలేంద్ర సింగ్, కె. రామ్ కుమార్ ముస్తాక్ అహ్మద్ బాలరాజ్‌కౌలే ఎం.వి కిషోర్, ఇర్ఫాన్ బేగ్, జోగిందర్ సింగ్ అనిల్ కుమార్, జూనియర్ కళాశాల డైరెక్టర్ రఫీ, ప్రిన్సిపాల్ ఆచార్యబ్రహ్మేంద్ర పాల్గొన్నారు.

సర్దార్ ఏఎల్ మల్లయ్య సంస్మరణ సభ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గంగపుత్ర సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ ఏ.ఎల్. మల్లయ్య సంస్మరణ సభ బాగ్‌లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి సర్దార్ ఏ.ఎల్ మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గడప శ్రీహరి, గంగపుత్ర విద్యావంతుల వేదిక అధ్యక్షులు పూస మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

– అబిడ్స్, ఫిబ్రవరి 25

ప్లైఓవర్‌ను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

అంబర్‌పేటఫ్లైఓవర్‌ను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

అంబర్‌పేట, ఫిబ్రవరి 25: అంబర్‌పేటలో ట్రాఫిక్ కష్టాల దృష్ట్యా శివరాత్రి నుంచి ఫ్లైఓవర్‌ను ఓపెన్ చేస్తున్నట్లు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఏండ్ల తరబడి ట్రాఫిక్ కష్టాలకు దీంతో చెక్ పడనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ జాప్యం వల్లే ఫ్లైఓవర్ పనుల్లో ఆలస్యం జరిగిందని చెప్పారు. మంగళవారం గోల్నాక చర్చి నుంచి అంబర్‌పేట వాణి ఫోటో స్టూడియో వరకు ఫ్లైఓవర్ పై నడుస్తూ అధికారులను వివరాలు అడిగి తెలుకున్నారు. మంత్రితో పాటు ఆర్‌అండ్‌బీ, నేషనల్ హైవే అధికారులు(ఆర్ఓ), జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ అధికారులు, రెవెన్యూ విభాగం అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. అంబర్‌పేట ఖాద్రిబాగ్ వద్ద రెండు వైపుల శ్మశానవాటిక ఉండడంతో రోడ్డు వైండింగ్ కుదరలేదని, తాను చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, శ్మశానవాటిక ఉన్నందున ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని కోరానని, స్థానికులు కూడా ని ర్మాణం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఫ్లైఓవర్ మంజూరు చేయించాన న్నారు. జీహెచ్ఎంసీ, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో ఇటీవల ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శివరాత్రి నుంచి ఫ్లైఓవర్ మీద నుంచి ట్రాఫిక్ వదిలి..కింద రోడ్డు నిర్మాణం, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ ధర్మారెడ్డి, జీహెచ్ఎంసీ, నేషనల్ హైవే అథారిటీ, ఎలక్రసిటీ, వాటర్‌వర్క్స్, రెవెన్యూ అధికారులతో పాటు బీజేపీ నాయకులు డా.ఎన్.గౌతంరావు, లంకల దీపక్‌రెడ్డి, జి.ఆనంద్‌గౌడ్, వనం రమేశ్, కన్నె ఉమాయాదవ్, సి.శ్రీనివాస్ ముదిరాజ్, ఎక్కాల నందు, నాగభూషణం, యశ్వంత్, ఇ.అజయ్‌కుమార్, చుక్క జగన్, బల్వీర్, ప్రశాంత్, శ్రీధర్, నరేశ్, సురేశ్‌యాదవ్, మల్లేశ్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పాఠకులకు అమృత గుళికలను పంచనున్న 'పరమపథం'

గ్రంథావిష్కరణలో పాల్గొన్న కె.వి. రమణాచారి, గదిబండ వెంకటరెడ్డి తదితరులు

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 25: అమృత గుళికల వంటి సందేశాత్మక కథలతో కృష్ణమూర్తి రచించిన 'పరమపథం' గ్రంథాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి. రమణాచారి ఆకాక్షించారు. రెడ్‌హిల్స్‌లో గల నఫీజ్‌రెసిడెన్సీలోని రమణాచారి కార్యాలయంలో మంగళవారం సాహితీ కిరణం ఆధ్వర్యంలో సాహితీవేత్త డాక్టర్ పులివర్తి కృష్ణమూర్తి రచించిన 'పరమపథం' గ్రంథాన్ని రమణాచారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు గుదిబండి వెంకట రెడ్డి, పొత్తూరి సుబ్బారావు, పెద్దూరి వెంకటదాసు, ఎన్వీ రఘువీర్ ప్రతాప్, పొత్తూరి జయలక్ష్మి తదితరులు పాల్గొని రచయిత శైలిని, సాహితీ కృషిని ప్రశంసించారు.

తపాలా శాఖ నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

తిలక్‌రోడ్డులోని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో రెండు రోజులుగా అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర 4వ ద్వైవార్షికమహాసభలు జరగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఎస్.వి రావు, కార్యదర్శిగా ఎమ్.మధుసూదన్, కోశాధికారిగా ఎ.రమేశ్ ఎన్నిక కాగా సభ్యులు ఘనంగా సత్కరించారు.

– తెలుగు యూనివర్సిటీ

చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న ముఠా సభ్యుల అరెస్టు

పోలీసులు అదుపులోకి తీసుకున్న చైన్ స్నాచింగ్ ముఠా సభ్యులు

చార్మినార్, ఫిబ్రవరి 25: బంగారు గొలుసులు తెంచి ఎత్తుకెళ్తున్న ముఠా సభ్యులను దక్షిణ మండల టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర తెలిపిన కథనం ప్రకారం.. బీహార్‌కు చెందిన మహమ్మద్ సత్తార్ అలీ (45) కొద్దికాలం క్రితం కరీంనగర్ జగిత్యాల ప్రాంతానికి వలస వచ్చాడు. స్థానికంగా ఉంటూ చిన్నచితగా పనులు చేస్తూ చైన్ స్నాచింగ్ లకు పాల్పడ్డాడు. అక్కడినుంచి తప్పించుకొని చత్రినాక పోలీస్ స్టేషన్ పరిధికి మకాం మార్చాడు. నగరానికి వచ్చిన అనంతరం బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు చెందిన బంగారు నగలకు మెరుగులద్దే మహమ్మద్ (38) మహమ్మద్ రియాజ్ మల్లిక్ లతో కలిసి గొలుసులు చోరీ చేసిన బంగారు ఆభరణాలను వారి ద్వారా క్రయవిక్రయాలు జరిపేవాడు. ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో సైతం సత్తార్ చైన్స్ స్నాచింగ్‌లకు పాల్పడ్డాడు. నిందితుడిపై దృష్టి సారించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం ఉదయం చత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో అదుపులోకి తీసుకుని విచారించడంతో వివరాలను వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి 57 గ్రాముల బంగారు గొలుసులను స్వాధీనం చేసుకుని ఛత్రినాక పోలీసులకు అప్పగించామని తెలిపారు.

అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి

రవీంద్రభారతి, ఫిబ్రవరి 25 : తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను గుర్తించినట్లే ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవాలని, అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం బషీర్‌బాగ్‌లో మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొన్న పిడమర్తి రవి మాట్లాడుతూ మాదిగ అమరవీరుల కుటుంబాలను గుర్తించి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందజేయడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు నిలిపివేయాలని అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధత తరువాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం, తోట లక్ష్మీకాంతారావు, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, గజ్జల కాంతం, ప్రొఫెసర్ మల్లేశం పాల్గొన్నారు.

బేడ బుడగ జంగాలకు ఎమ్మెల్సీ కేటాయించాలి

మాట్లాడుతున్న కిరణ్ మాదిగ తదితరులు

కాచిగూడ, ఫిబ్రవరి 25: రాష్ట్ర ప్రభుత్వం 5 ఎమ్మెల్సీ స్థానాలను త్వరలో భర్తీ చేయనున్నందున అందులో బేడ బుడగ జంగం కులానికి ఒక ఎమ్మెల్సీ, మాదిగ కుల ఉద్యమకారులకు ఒక ఎమ్మెల్సీనీ కేటాయించాలని సీఎం రేవం త్ రెడ్డికి మాదిగ సంఘాల కూటమి రాష్ట్ర చైర్మన్ పోకల కిరణ్ మాదిగ విజ్ఞప్తి చేశారు. మంగళవారం బర్కత్‌పుర సామాజిక భవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అన్ని రం గాల్లో అత్యంత వెనుకబడిన బేడ బుడగ జంగా కులానికి ఎమ్మెల్సీ కేటాయిస్తే సామాజికంగా, రాజకీయంగా రాణిస్తారని తెలిపారు. మోచి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ ప్రేమ్ రాజ్, మహాకూటమి గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షులు కొండ రాజు మాదిగ, సికింద్రాబాద్ అధ్యక్షులు జనార్దన్, హైదరాబాద్ అధ్యక్షులు మహేశ్ కుమార్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు శివ మహా జాగరణ

మాడిశెట్టి సదానందం గుప్తా, మహాశివ శివరాత్రి జాగరణ సేవా సమితి అధ్యక్షుడు

అబిడ్స్, ఫిబ్రవరి 25: శ్రీ శివ మహా జాగరణ మహోత్సవంను బుధవారం రహీంపురా శంకర్ జి హనుమాన్ జి ఆలయ కల్యాణ మండపంలో మహా శివ రాత్రిజాగారణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షుడు మడిశెట్టి సదానందం గుప్తా, ప్రధాన కార్యదర్శి ఎస్. రాజన్ కుమార్, ఆర్గనైసింగ్ కార్యదర్శి పి. రంజిత్ కుమార్, సహ కోశాధికారి టీ. సచిన్ రాజ్ సింగ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు మాట్లాడుతూ.. గత 13 సంవత్సరాల నుంచి జాగరణ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సారి వివిధ దేవతామూర్తులలో రుద్ర రూపంలో శివుడు, వానరసైన్యం, అనంత పద్మనాభ స్వామి దశవాతరాలు, పార్వతి పరమేశ్వరుల భారీ విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలుస్తాయిన్నారు. మహా శివుడి ప్రత్యేక పూజల అనంతరం మా వైష్ణో దేవి జాగరణ మండల్ ద్వారా ప్రముఖ గాయకులు ఎస్.రాజన్ కుమార్, హరిఓం మిశ్రా, నిజామాబాదు గాయకురాలు నిహారిక గీతాలు ఆలపిస్తారని అన్నారు. మోహిత్ బృందావన్ యూపీ వారిచే వివిధ దేవతల వేశాధారణ, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాఖ్యాత వి. మల్లేశ్‌యాదవ్ వహిస్తుండగా సినీ యాక్టర్లకు మంత్రులు, ఎమ్మెల్యే లు,కార్పొరేటర్ లకు సన్మానం ఉంటుందని తెలిపారు.

రైలు కిందపడి డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య

కాచిగూడ, ఫిబ్రవరి 25: రైలు కిందపడి డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా ధర్మారానికి చెందిన పి. రాకేశ్(19)డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. ప్రేమ విఫలమైన రాకేశ్ మంగళవారం విద్యానగర్ జమై ఉస్మానియా రైల్వేస్టేషన్ల మధ్య ఎం. ఎం.టీ.ఎస్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అదృశ్యం

కాచిగూడ, ఫిబ్రవరి 25: కుంభమేళాకు వెళ్లి, తిరిగి వస్తుండగా అంబేద్కర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలులో ఓ వ్యా పారి అదృశ్యమయ్యాడు. కాచిగూడ రైల్వే ఇన్స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన ప్రకారం.. శివరాంపల్లికి చెందిన బి.దినేశ్‌కుమార్ కాకినాడకు చెందిన సోదరి సుధా బరేడియతో కుంభమేళాకు వెళ్లి తిరిగి ఈనెల 24వ తేదీన అంబేద్కర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైల్లో కాచిగూడకు వస్తుండగా మధ్యప్రదేశ్ బేతుల్ రైల్వే స్టేషన్‌లో అదృశ్యమయ్యాడు. సోదరి మంగళవారం కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం భూపాల్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనాచారి తెలిపారు.

అజంతా రైల్లో వృద్ధుడు..



కాచిగూడ : అజంతా రైల్లో వృద్ధుడు అదృశ్యమయ్యాడు. కాచిగూడ రైల్వే ఇన్స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన ప్రకారం.. మహారాష్ట్ర ఔ రంగాబాద్‌కు చెందిన సయ్యద్ యాకూబ్ కాచిగూడకు వస్తుండగా నిజాంబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో అదృశ్యమయ్యాడు. కుమారుడు అసదుల్లా మంగళవారం కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని నిజాంబాద్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ లక్షణాచారి తెలిపారు.

నకిలీ ఇంజిన్ ఆయిల్ విక్రయదారుడు అరెస్ట్

● 534 లీటర్ల నకిలీ హెచ్‌పీ ఇంజిన్ ఆయిల్ స్వాధీనం

పట్టుకున్న నకిలీ ఇంజిన్ ఆయిల్‌ను, విక్రయదారుడుని మీడియాకు చూపుతున్న పోలీసులు

సుల్తాన్ బజార్,ఫిబ్రవరి 25: సులువుగా డబ్బు సంపాదించి విలాసవంతమైన జీవితాన్ని గడపాలన్న దురుద్దేశంతో హిందుస్థాన్ పెట్రోలియం పేరిట నకిలీ ఇంజిన్ ఆయిల్‌ను విక్రయిస్తున్న ఓ విక్రయదారుడు కటకటాల పాలైన ఘటన మంగళవారం అఫ్జల్‌గంజ్‌పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. విశ్వసనీయ సమాచారం మేరకు కమిషనర్ ఆఫ్‌టాస్క్ ఫోర్స్, సెంట్రల్ జోన్, అఫ్జల్‌గంజ్‌పోలీసులు నకిలీ ఇంజిన్ ఆయిల్ విక్రయిస్తున్న దుకాణంపై దాడి చేసి 534 లీటర్ల ఆయిల్ ను, విక్రయిదారు న్ని అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. దారుల్ శిఫా ప్రాంతానికి చెందిన వసీం ఖాన్ (31) అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జీఎస్ఎస్ పెట్రో ప్రొడక్ట్స్ సేల్స్ దుకాణాన్ని నిర్వహిస్తూ వ్యాపారం కొనసాగిస్తున్నాడు. ఇదిలా ఉండగా వ్యాపారం చేస్తున్న డబ్బు సరిపోకపోవడంతో నకిలీ ఇంజిన్ ఆయిల్ ను విక్రయించి సులువుగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో పథకాన్ని రూపొందించాడు. ఈ క్రమంలో కాపీ హక్కు కలిగిన హెచ్పి కంపెనీకి చెందిన హెచ్‌పీ ఎంక్లో 46 బ్రాండ్ పేరిట నకిలీ స్టిక్కర్లు సృష్టించి వాటిని టిన్లకు అతికించి వినియోగదారులకు నమ్మించి విక్రయిస్తు మోసం చేస్తున్నాడు. ముంబై నుంచి ఏజెంట్లు ద్వారా రోడ్డు రవాణా మార్గంలో నకిలీ ఇంజిన్ ఆయిల్‌ను తెప్పించి ఆ ఆయిల్ను ప్లాస్టిక్ డబ్బాలలో, టిన్లలో నింపి వాటికి హెచ్‌పీ ఎంక్లో 46 బ్రాండ్ పేరిట ఉన్న స్టిక్కర్ను అతికించి వినియోగదారులకు ఒరిజినల్ హెచ్పీ కంపెనీకి చెందిన బ్రాండ్ గా విక్రయించి డబ్బు సంపాదిస్తున్నాడు. ఈ చర్య కాపీ హక్కు చట్టాన్ని ఉల్లంఘించడమేనని పోలీసులు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి నకిలీ ఇంజినీర్లు విక్రయిస్తున్న వసీమ్‌తో పాటు సుమారు రూ.45 వేల విలువచేసే 534 లీటర్ల నకిలీ ఇంజిన్ ఆయిల్ ను స్వాధీనం చేసుకొని అఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

విద్యార్థులకు పాఠాలేకాదు.. నైతిక విలువలను బోధించండి

పాఠశాల వార్షికోత్సవంలో మాట్లాడుతున్న విద్యాధికారులు

చార్మినార్, ఫిబ్రవరి 25: చదువంటే పుస్తకాలలో ఉన్న అక్షరాలు, మార్కులు, ర్యాంకులు మాత్రమే కాదని దేశ సమగ్రాభివృద్ధికి దోహదపడే నైతిక విలువలతో కూడిన విజ్ఞానాన్ని కూడా విద్యార్థులకు బోధించాలని బండ్లగూడ డిప్యూటీ డీఈఓ ఆదిత్య వర్ధన్ అన్నారు. చాంద్రాయణగుట్ట సెగ్మంట్ బండ్లగూడ విద్యాశాఖ కార్యలయం పరిధిలోని హఫీజ్ బాబానగర్ లోని జీ.జీ.పీ.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం జరిగిన పాఠశాల వార్షికోత్సవంలో ఆయన ముఖ్యథిగా పాల్గొని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. ప్రపంచానికి అవసరమైన పౌరులను తీర్చిదిద్దడానికి చదువుతోపాటు నైతిక విలువల్ని బోధించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లి ఒడి మొదటి బడి అని, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఇంటినుంచే బీజం పడాలన్నారు. గురువులు విజ్ఞాన వ్యాప్తికి వారధులు, పరీక్షలకు సిద్ధమవుతున్న వారు పుస్తకాలకే పరిమితం కాకుండా సామాజిక అవగాహన అత్యవసరమని గుర్తించాలని అన్నారు. మీలో ప్రతిభ ఉంటే కచ్చితంగా రాణించగలరని సమస్యలకు భయపడకుండా లక్ష్యం చేరుకునేందుకు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మహ్మద్ అబ్దుల్ జబ్బార్, దశరథ్‌సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆక్రమణల కూల్చివేత

అబిడ్స్, ఫిబ్రవరి 25 : గోషా మహల్ నియోజకవర్గం మంగళ్ హాట్ డివిజన్ పరిధిలోని శివలాల్ నగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ సముదాయం ముందు ఉన్న ఆక్రమణలను జీహెచ్ఎంసీ 14వ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది ద్వారా కూల్చివేతలు చేపట్టారు. ఆక్రమణలపై హౌసింగ్ అధికారులు ఫిర్యాదు చేయగా జిహెచ్ఎంసీ సర్కిల్-14 టౌన్ ప్లానింగ్ ఏసీపీ సయ్యద్ సయి దుద్దీన్ నేతృత్వంలో సెక్షన్ అధికారి నరేశ్ ఆధ్వర్యంలో సిబ్బంది జేసీబీ ల సహాయంతో ఆక్రమణల కూల్చివేతలను చేపట్టారు. హౌసింగ్ డీఈ, ఏఈ లతోపాటు పోలీసుల సహకారంతో ఈ ఆక్రమణల తొలగింపు పనులను చేపట్టినట్లు సెక్షన్ అధికారి నరేశ్ తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఆక్రమణలను చేపడితే సహించేది లేదన్నారు.

పర్యాటకులకు సౌకర్యాలు కల్పించాలి

చార్మినార్, ఫిబ్రవరి 25: పర్యాటకులకు మరింత మెరుగైన సౌకర్యాలను కల్పించాలని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి సామాజిక మాధ్యమం ద్వారా విజ్ఞప్తి చేశారు. చార్మినార్ కట్టడం చరిత్రను తెల